
తాజా తెలుగు మూవీ అర్జున్ రెడ్డిని కేవలం అమెజాన్ ప్రైమ్ వీడియోలో వీక్షించ



ఇన్‌స్టాంట్ అప్రూవల్స్‌తో పర్సనల్ లోన్లు! పూర్తి చేయండి!!



ఐసీఐసీఐ బ్యాంక్ లైఫ్ టైమ్ ఉచిత ప్లాటినమ్ చిప్ క్రెడిట్ కార్డ్. మీరు అర్హ


ads by adgebra

రాజీ! ఈ వయసులో నేను ప్రేమలేఖ రాయడం..నువ్వు అందుకుని చదవడం విచిత్రంగా ఉంది కదూ. మరేం చేస్తామోయ్, మన దేమో పెద్దలు కుదిర్చిన పెళ్లి. ఇన్నాళ్ల జీవితంలో ప్రేమలేఖ రాయాలని అనిపించినా, సిగ్గూ, బిడియంతో, పని ఒత్తిళ్లతో కలం కాగితం మీద పెట్టలేకపోయాను. ఎప్పుడో ఒకసారి 'అది బావుంది, ఇది బావుంది' అని ప్రశంసించడం తప్ప..కాగితం మీద మన సును పరచలేకపోయాను.
పెళ్లిలో అప్పగింతలవంగానే, పసుపు బట్టల్తో మా ఇంటి గుమ్మం తొక్కి మమ్మల్ని నీ కలుపుగోలుతనంతో, పనితనంతో నీవాళ్లను చేసుకున్నావు. ముఖ్యంగా నన్ను. ఎంతలా అంటే, మా ఇంట్లో పుట్టాల్సిన నువ్వు పొరబాట్న మీ ఇంట్లో పుట్టావేమో అన్నంతగా. ఆడదానికి పుట్టింటి మీద అపేక్ష ఉండడం సహజం. కాని నువ్వు లేకపోతే నేనెక్కడ ఇబ్బంది పడతానో అని పుట్టింటి ధ్యాస, ఇంటిపేరుతో సహా పూర్తిగా వదిలేశావు. సుఖం సంగతేమో కాని కష్టాల్లో మాత్రం నువ్వు తోడుగా లేకపోతే నేనేమ యిపోయేవాణ్నో(తల్చుకుంటే ఇప్పటికీ గుండె జారిపోతుంది).


ఇంటికి దీపం ఇల్లాలంటారు. అది నూటికి నూరుపాళ్లు నిజం. నీ దీపకాంతిలోనే నేనూ, పిల్లలం లక్ష్యాల్ని చేరుకోగలిగాం. అంద రూ సంపాదనా పరుణ్ని గౌరవిస్తారు కాని నిజానికి మొదటి నమస్కారం మీకే చెందుకుతుంది. ఇల్లు గుట్టుగా, గుంభనంగా న డుస్తోందంటే ఇంటి ఇల్లాలే కారణం. తెల్లవారు ఝామున లేచింది మొదలు తిరగలి రాయిలా గిర గిర తిరిగి మా అవసరాలు తీర్చకపోతే నా ఉద్యోగం, పిల్లల చదువులూ సవ్యంగా సాగేవా?

ఏంటి? ప్రేమలేఖ అంటూ సంసార రామాయ

వయసు కాదుకదా, చక చక అందమైన కవిత


యాక్షన్, డ్రామా, రొమాన్స్ - తప్పక చూడాల్సిన తెలుగు సినిమా. ఇప్పుడే చూడండ

ads by adgebra




న్మథా వాహయామి.. ఆఁ.. నా మనసిప్పుడు రసికత్వంతో నిండింది. ఇహ చూడు..ఏంటి బుగ్గలు ఎర్రబడుతున్నాయి..ఇంకా రాయడం మొదలెట్టండే..

మన పెళ్లయిన కొత్తలో నాకొచ్చిన మొదటి జీతంతో నీకు చిలకాకుపచ్చ చీర కొనుక్కొచ్చాను గుర్తుందా? నువ్వు పదే పదే దాన్ని చుట్టుకుని, భుజంమీద జార్చుకుని ఎన్ని సార్లు అద్దంలో చూసుకున్నావో నేను దాపునుండి చూసిన విషయం నీకు ఇప్పటిదాకా తెలియదు కదూ(అలాంటివి పంచుకోవడానికే ఈ ప్రేమలేఖ) ఆరోజు నాకెంత సంతోషం కలిగిందో చెప్పలేను. ఎందుకంటే అ ప్పటిదాకా నేను ఆడవాళ్లకు బట్టలు కొనలేదు. బట్టల విషయంలో వాళ్ల అభిరుచులూ ఒంటికి నప్పడాలూ కూడా తెలియదు.

పైగా నాకు అక్కచెల్లెల్లు లేరు. అయినా నేను తెచ్చింది నీకు నచ్చే సరికి నా మనసు హిమవత్పర్వతాన్నధిరోహించింది. తర్వాత చీర కట్టుకున్న నిన్ను చూసి ఇంద్రలోకం నుంచి జాలువారిన యక్ష కన్యవనుకున్నాను(నిజ్జం).

నేను నగలు, చీరలు కొనిపెట్టడం తప్ప నీకుగా నువ్వేదీ అడిగిన గుర్తులేదు. భార్యలు ఇలా కూడా ఉంటారా?

నేను ఆఫీసు పనిమీద క్యాంపుకెళ్లేరోజొచ్చేదాకా బెంగ అనే పదానికి నాకు అర్థం తెలీదు. ఆరోజు నాకిప్పటికీ గుర్తే! మన పెళ్లై తొమ్మిది నెలలనుకుంటా..

నేను సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికొచ్చి మరుసటిరోజు అర్జెంట్ పనిమీద బెంగుళూరు క్యాంప్ కెళ్లాలనీ, తిరిగి రావడానికి వారం పడుతుందనీ చెప్పాను. అంతే..

ఎప్పుడూ వెలిగించిన మతాబులా వెలుగుతూండే నీ మోము ఒక్కసారిగా ముడుచుకుపోయింది.

ఆ రాత్రంతా నేను ఎంత సముదాయిస్తున్నా నువ్వు ఏడుస్తూనే ఉన్నావు. మరుసటిరోజు బెంగుళూరు వెళ్లిపోయాను. ఇప్పుడైతే సెల్ ఫోన్లలో మాట్లాడుకోవడం మామూలైపోయింది కాని అప్పుడు మనిద్దరి మధ్యా మాటలు కరువై ఎంత బాధ పడ్డాం? వారం రోజుల తర్వాత ఇంటికొచ్చి గేటి తీసిన నన్ను, నువ్వు కన్నీళ్లతో చుట్టుకుపోయి ఎంతకీ వదల్లేదు. రాత్రంతా మధురానుభూతుల ను మనసు గంపలో పేర్చుకుంటూనే ఉన్నాను. మరుసటిరోజు నేను ఆఫీసుకు కూడా వెళ్లలేకపోయాను. అప్పుడే కాదు ఇప్పటికీ అది తడి ఆరని మధుర స్మృతి అది.
ఒకసారి ఆఫీసు నుంచి ఇంటికొస్తుంటే ఎవరిదో కార్ గుద్దేసింది. అది విన్న నీ హృదయం బద్దలైంది. పెద్ద ప్రమాదం జరగలేదు కాని హాస్పిటల్లో రెండు రోజులుండాల్సొచ్చింది. కంటికి రెప్పలా చూసుకున్నావు. ఆ సమయంలో పొత్తిళ్లలో పిల్లాణ్ని చూసుకునే అమ్మవయ్యావురా నువ్వు!
కడుపుతో ఉన్నప్పుడు కూడా తొమ్మిదో నెలదాకా పుట్టింటి వాళ్లు పురిటికి పిలుస్తున్నా కాదని నాతోటే ఉండి, వేరెవ్వరు చేసినా నాకు అన్నం సహించదని, ఇంటి పని చేసుకోలేనని.. ఓపిక లేకపోయినా నాకు చేసి పెట్టిన నీ ఔదార్యానికి అప్పుడూ ఇప్పుడూ చేతులెత్తి దణ్నం పెట్టాల్సిందే. నీ రెండు డెలివరీలకీ నువ్వేమైపోతావోనని నేనెంత కంగారు పడ్డానో, కృంగిపోయానో. మొత్తానికి

దేవుడు చల్లగా చూశాడు. పండంటి పిల్లల్ని ఇచ్చాడు. వాళ్లని నేను పని ఒత్తిడితో పట్టించుకోపోయినా చక్కగా తీర్చి దిద్దావు. వాళ్లలో అమ్మానాన్నల పట్ల గౌరవం ఉట్టిపడేలా చేశావు. ఇప్పుడు వాళ్లు ఉద్యోగరిత్యా విదేశాల్లో ఉన్నా, మనిద్దరికోసం తల్ల డిల్లిపోతుంటారు. మనకు కాస్త నలతగా ఉంటే ఇహ వాళ్ల నుంచి ఆందోళనతో ఒకటే ఫోన్లు, వచ్చిచూస్తామని వేడికోలు. ఎంత మందికుంటారు చెప్పు ఇలాంటి రత్నాల్లాంటి పిల్లలు? దీనికి కారణం నువ్వు కాదూ..

మనసులో ఎన్నో ఊహలు కలగాపులగంగా మెదుల్తున్నాయి. అవన్నీ ఒక్క కాగితంలో పెట్టలేను. నా మనసు అక్షరాల్లో కొంత క నిపిస్తుంది. వాక్యాల మధ్య ఉన్న ఖాళీల్లో మరెంతో అర్థమవుతుంది.


ప్రారంభించడం ప్రేమలేఖ అని ప్రారంభించినా ఇది నీపట్ల నేను వ్యక్తం చేసే కృతజ్ఞతాలేఖగానే మారిపోయింది. బాధ్యతలతో కూడిన ప్రేమ ప్రస్ఫుటమవుతోంది. నిన్ను కాలు కింద పెట్టకుండా చూసుకోలేకపోయినా, నా వల్ల నీ కంట కన్నీరు కారకుండా, మనసు గాయపడకుండా చూసుకునే ప్రయత్నం చేశాను. ఎంతవరకూ సఫలీకృతుడనయ్యానో నువ్వే చెప్పాలి. నేనెంత చేసినా నీ ఓపిక, శ్రద్ధల ముందు మాత్రం దిగదుడుపే!

అయిదవతనంతో భర్త చేతుల్లో పోవాలని స్త్రీలందరూ కోరుకుంటారు. దయచేసి నువ్వలా కోరుకోకు ఎందుకంటే..ఎందుకంటే.. నువ్వు లేకపోతే నేను జీవచ్ఛవాణ్ని. ఎంతమంది ఉన్నా, ఎన్ని సంపదలున్నా నేను నేనుగా ఉండను. ఉండలేను. నేను ముందెళ్లి భగవంతుణ్ని నీకు అఖండ పుణ్యం ప్రసాదించమని వేడుకుంటాను. ఈ ఒక్క విషయంలో నాతొ వ్యతిరేకించినా దయచేసి సహ కరించు..

ఏంటీ కళ్లు తుడుచుకుంటున్నావా? పిచ్చీ..నీలాంటి భార్య దొరికిన నా జీవితం పరిపూర్ణమయింది. మీ భార్యల్లాగా వ్రతాలు చేయ లేదు, నోములూ నోచలేదు. ప్రతిక్షణం నువ్వే నా భార్యవు కావాలని భగవంతుణ్ని మౌన ప్రార్థనలు చేశాను. నాకు తెలుసు ఆయ న నాకు వరమిస్తాడు. నిన్ను చల్లగా చూస్తాడు. ఉంటాను

నీ

..............



Watch SOCIAL starring Priya Banerjee for free only on Viu


Want To Know How To make $1650 a day?



Watch SOCIAL starring Naveen Kasturia for free only on Viu

ads by adgebra

**6 Comments** Sort by **Oldest**


Add a comment...


**Siva Mogili** · GITAM University

Mee anuvabham motham e Katha lo vundi Sir.

Unlike · Reply · 1 · Nov 3, 2017 12:56pm


**Siva Mogili** · GITAM University

Ela different ga rayandi Sir

Unlike · Reply · 1 · Nov 3, 2017 12:57pm


**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya

కృతజ్ఞతలండి

Like · Reply · Nov 3, 2017 4:04pm


**Sujatharayudu PV** · Secunderabad

Simply superbbbb...

Unlike · Reply · 1 · Nov 3, 2017 1:32pm


**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya

కృతజ్ఞతలండి

Like · Reply · Nov 3, 2017 4:05pm


**వాసుదేవమూర్తి శ్రీపతి** · Lyricist at Telugu Film Industry

ప్రతాప వెంకట సుబ్బారాయుడు గారు................. మాటలు వెతుక్కోవాల్సి వస్తోంది. మనసుని హత్తుకుంది మీ లేఖ నాకు తెలుసి ప్రతి మగవాడి మనసులోనూ ఈ భావాలు ఉంటాయి, అహంకారం

రాస్తాడు.

Unlike · Reply · 1 · Nov 3, 2017 3:45pm



**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya

మీ స్పందనకు కృతజ్ఞతలండి.

Like · Reply · Nov 3, 2017 4:04pm



**Nandiraju Ramasaibabu** · ZPH School

చాల బాగుంది

Unlike · Reply · 1 · Nov 3, 2017 5:59pm



**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya

కృతజ్ఞతలండీ.

Like · Reply · Nov 3, 2017 6:27pm



**Parnandi Venkata Rama Sarma** · Mrs. A. V. N. College

"ప్రేమలేఖ అని ప్రారంభించినా ఇది నీపట్ల నేను వ్యక్తం చేసే కృతజ్ఞతాలేఖగానే మారిపోయింది." ఈ మాటల ద్వారా భార్య పై భర్తకున్న అభిమానం, ఆప్యాయత, దాన్ని మించి కృతజ్ఞత తెలిపారు. భార్యలపై ఎన్నో జోక్స్, కార్టూన్స్, ఇంకా గయ్యాళి భార్య గా కధలు, అత్తమామల్ని వృద్ధాశ్రమాలకి పంపించే కోడళ్ళు గా కధనాలు ..ఇలా ఎన్నో వస్తూంటాయి. కానీ అసలైనది, అందరూ ఒప్పుకోవాల్సిన నిజం ఇదే. ఇప్పుడంటే ప్రేమ... పెళ్లిళ్లు అని అనుకున్నా, ఒకప్పుడు పెద్దలు చూపిన వ్యక్తి ని నచ్చి, నిస్సంకోంచం గా భర్త తో అత్తింట అడుగుపెట్టి... అహరహం ఎన్నో బాధ్యతలు నెత్తికెత్తుకున్న, ఎత్తుకుంటున్న ఇల్లాళ్ళకి ఈ కధ ద్వారా కృతజ్ఞతలు చెప్పారు రచయిత. హృదయపూర్వక అభినందనలు, అభివందనములు.

Unlike · Reply · 1 · Nov 4, 2017 2:25pm



**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya

కథారచయిత ఫ్రీక్వెన్సీ పాఠకుల ఫ్రీక్వెన్సీతో కలసినప్పుడే కృతకృత్యుడైనట్టు. కథను చక్కగా విశ్లేషించారు. కృతజ్ఞతలండి

Like · Reply · 1 · Nov 4, 2017 5:18pm

Facebook Comments Plugin

మరిన్ని కథలు

- రచయిత రాంబాబు – బొందల నాగేశ్వరరావు

మీ రచనలు పంపవలసిన చిరునామా :

Serials
Stories
Columns
Cinema
Cartoons

Videos
Submit Article
Contact
Advertise



Open a Zero balance account in 5minutes.


వావ్... రోజుకు కేవలం రూ. 8*కే కంప్లీట్ హెల్త్ ప్లాన్ ప్రారంభం


ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక రాబడి



Your Free 811 Savings Account is Waiting For You.